

# ప్రాణం పోసినవాడు

క్రిష్టయ్య చెంచుల గూడెం దాకా వచ్చాడు. చుట్టూ చీకటి బొయ్యారంలా ఉంది. లోయలో చెట్లు దట్టంగా ఉండడంవల్ల నెగళ్లు సరిగా కనిపించడం లేదు. చేతిలో దీపం లేదు. లేకపోయినా, అలా చీకటిరాత్రుళ్లు కురవ దాటి పోతూండడం కిష్టయ్యకి అలవాటే. కాళ్లకి చెప్పులూ, చేతిలో ఒక ఎదడుకోలా ఉంటే చాలు గయి లా దూసుకుపోగలడు.

పోరంకి దక్షిణామూర్తి

అలవాటయిన తోవయినా ఈవేళ కిష్టయ్య కాళ్లకి పటపటా రాళ్లు తగులుతున్నాయి. దూకుడుగా అడుగేసినప్పుడు మరీ బాధ. వేళ్లు జిల్లార్చుకుపోతున్నాయి. కొండగాలికి వెన్నులో చలి జివజివలాడుతోంది. ఒక వైపున చెట్లమీద కోతులు కిచకిచమంటున్నాయి. కిష్టయ్య ఒక్క క్షణం ఆగి ఆవైపు చూశాడు. కోతుల అల్లరికి చెట్లు ఊగిసలాడుతున్నాయి. పక్కనే ఉన్న పొద కూడా కదుల్తున్నట్టుంది. చెర్లకోరతో వీపుమీద ఛెళ్లున చరిచినట్టనిపించిందతనికి. ఆ చుట్టుపక్కల ఎలుగ్గొడ్లు లెస్సగా తిరుగుతాయి. ఆలస్యం చేస్తే లాభం లేదు. తొందరగా కురవకు చేరుకోవాలి. ఇప్పటికే జాగు అయింది.

కిష్టయ్య దబ్బదబ్బున నడుస్తున్నాడు. చెంచుల గూడెం దావు నుంచి పోతున్నాడు. గూడెం నెగళ్లు చల్లారిపోతున్నాయి. గూడెంలో అయిదారు గుడిసెల కన్న ఎక్కువ లేవు. దట్టంగా మంచు కురుస్తూండడం వల్ల చెంచు దొరల అలికిడి కూడా లేదు. దూరంగా ఒకటి, రెండు కుక్కల అరుపులు వినిపించాయి. కిష్టయ్య జోరుగా నడుస్తున్నాడు. గూడెం చివర మనిషి అలికిడి వినిపించింది. అలికిడి కాదది, మూలుగు. గూడెంలోంచి విసిరేసినట్టుగా, యీ గుడిసె దూరంగా ఉంది.

కిష్టయ్య గుడిసె దగ్గరికి వెళ్లాడు. లోపల దీపం మినుకు, మినుకుమంటూ ఉంది. తలుపు నెట్టుకుని లోపలికెళ్లాడు. ఎండుగడ్డి మీద ఒకామె మూలుగుతూ పడుకుని ఉంది. కిష్టయ్యని చూడగానే బిగ్గరగా అరిచింది.


కిష్టయ్య కొద్దిసేపు అలానే చూశాడు. ఆమె బాధ ఏమిటో అతనికి సరిగా అర్థం కాలేదు. ఎందువల్లనో అర్థం కాకపోయినా బాధ తీవ్రతని మాత్రం అతను చూడలేకపోయాడు. ఆ యింట్లో యింకెవరూ లేరు. ఎవర్ని అడుగుతాడు? ఇలాంటప్పుడు తను ఎలా సాయపడతాడు?

కిష్టయ్య వెంటనే బయటకి వచ్చాడు. గూడెం దొర గుడిసె కెళ్లాడు. సివంగుల్లాటి కుక్కలు కిష్టయ్య మీద పడబోయాయి. ఒడుపుగా తప్పించుకుని దొరని పిలిచాడు. బిలబిల్లాడుతూ చుట్టుపక్క వాళ్లంతా లేచి వచ్చారు. కిష్టయ్య వాళ్లకి పరిచయస్థుడే, బయటి గుడిసెలో తను చూసిన సంగతి చెప్పి వాళ్లని అక్కడికి తీసుకు వెళ్లాడు. కిష్టయ్యా, దొరా బయట కూర్చున్నారు. ఆడవాళ్లు లోపలికి వెళ్లారు. కొంచెం సేపట్లో బిడ్డ కేరుమనటం వినిపించింది. కిష్టయ్య ప్రాణం కుదుటపడింది. ఇక లేచి కురువదిక్కుకి బయలుదేరాడు.

కురవమీద పాడుపడ్డ గుడి ఉంది. గుడి దాటి దిగువకు పోతే పది కుంటల జొన్న చేనుంది. మూరెడు పొడుగు కండెలేసి చేను నిలువెత్తు ఏపుగా పెరిగింది. కిష్టయ్య రోజూ జొన్న చేనుకు కావలా కాయాలి. పొద్దు వాలే వేళకి బువ్వతిని లోయలో పడితే రొండు చిటికెల్లో మంచెకాడికి చేరుకుంటాడు. కాని కిష్టయ్య ఎన్నడూ చక్కగా మంచె కాడికి రాడు. దారిలో ఒక చిటికెసేపు చెంచు దొరతో ముచ్చట్లాడాలి. కురవ మీద గుడిసెదగ్గర, రామన్నతో కబుర్లు చెప్పాలి. చెన్నకేశవుల "యిగ్రం" ముందు కూర్చుని యిద్దరూ కతలు చెప్పుకుంటూ ఉంటే జాము రాత్రి గడిచిపోతుంది. చిన్నగా అప్పుడు కురవ దిగి చేను చూసుకొని మంచె ఎక్కి పడుకుంటాడు. పడుకుంటాడే కాని వెంటనే కునుకు రాదు. రామన్న చెప్పిన కథలే చెవుల్లో మోగుతూ ఉంటాయి.

రామన్న కురవమీద మకాం పెట్టి ఎంతకాల మయిందో కిష్టయ్యకి తెలవదు. కాని అతనితో పరిచయం కలిగిన రోజునే కిష్టయ్య ఎంతో దగ్గరయినట్టు భావించాడు. రామన్న కథలు బాగా చెబుతాడు. కళ్లకట్టినట్టు చెబుతాడు. వెనక, ఇరవై ఏళ్లక్రితం జరిగిన యుద్ధంలో అతను ఎంత చాకచక్యంగా పని చేసిందీ చెబుతూ ఉంటే కిష్టయ్య ఒళ్లు మరచి వింటూంటాడు. దూరంగా చెట్టుమీద పిట్టని చూపించి తుపాకి గురిపెట్టి రామన్న కళ్లు మూసుకొని కొట్టినప్పుడు, కిష్టయ్య చిన్న పిల్లవాడిలా అతణ్ణి వాటేసుకొనేవాడు. ఆ ఉత్సాహంలో రామన్న చేతిలో ఉన్న తుపాకి లాక్కుని తనూ కొట్టబోతే, పిట్ట కాదుకదా చెట్టు దగ్గర్లోకి కూడా వెళ్లి తగిలేది కాదు. కిష్టయ్యకి సిగ్గేసింది. అరవై ఏళ్లవాడు రామన్న, కళ్లు మూసుకుని పిట్టను కొట్టడం అతనికి ఆశ్చర్యం కలిగించేది. ఆ నేర్పూ, ఒడుపూ, నేర్చుకుంటే వచ్చేవి కావనిపించింది. తను వదిలిన గుండు ఎప్పుడూ గురికి జానెడు, బెత్తెడు దూరంలోనే తప్పిపోయేది. ఇక వేట తనవల్ల కాదని వేసటొచ్చి దిగాలు పడిపోయేవాడు.

కురువకింద వాగులో నీళ్లు తెచ్చుకుంటాడు. అతనికి ఉన్న ఆస్తి అల్లా నాలుగు జతల బట్టలూ, ఒక కాన్వాస్ సంచీ, ఒక తుపాకీ ఇంతే. వీటితోనే అతని జీవితం. పగలల్లా అడవిలో ఎక్కడెక్కడో తిరుగుతాడు. రాత్రికి కురవకి చేరుకుంటాడు. అప్పుడప్పుడు పిట్టల్నీ, మేకల్నీ కొడుతూ ఉంటాడు. రామన్న వేటకి వెళ్లిన రోజు, చెంచు వాళ్లకి పెద్ద పండుగే.



**'బూమ్'లో అంగ్లతార**

*'బూమ్' చిత్రంలో కాట్రీనాకైఫ్, , పద్మలక్ష్మి, మధుసప్రేలతో పాటు ఆంగ్లశృంగారతార బో డెరెక్ కూడా చేస్తున్నది. ఆ చిత్రం గురించి చెబుతూ, కాట్రినా, "అమ్మో! అందరూ హేమాహేమీలే. బో డెరెక్ అయితే చిన్నపిల్లలా వున్నారు. ఆమెకు అరవయ్యేళ్లంటే ఎవరూ నమ్మరండీ! ఆమెను ఒక రోజు మాత్రమే కలిశాను. పెద్దగా మాట్లాడరు. సీరియస్‌గా నలుగురు హీరోయిన్లం వున్నా, ఒకరి పనిలో మరొకరు కల్పించుకోవటం అసలు జరగలేదు. ఈ చిత్రం విడుదల తరువాతే నేను నా భవిష్యత్తును నిర్ణయించుకుంటాను" అంది.*

వాళ్లతో కలిసి అతనూ ఆ రోజు విందారగిస్తాడు. సర్కారు వాళ్లు యిచ్చే పెన్షన్ డబ్బుకోసం అప్పుడప్పుడు పేటకి పోయి వస్తూంటాడు. కిష్టయ్యతో పరిచయం అయిన తరువాత రామన్నకి మంచి కాలక్షేపమవుతోంది.

కిష్టయ్య నడుస్తున్నాడు. దూకుడుగా అడుగులేస్తున్నాడు. అవును. రామన్న తాత తనకోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తూ ఉంటాడు.

కిష్టయ్య నడుస్తున్నాడు. చెట్ల గుబుర్లలోంచి కమ్మటి వాసన వస్తోంది. కిష్టయ్య భయపడ్డాడు. అలాటి గుబుర్లలో కోడెతాచులు బుసలు కొడుతూ ఉంటాయి.

కిష్టయ్య కురవ దగ్గరకి వచ్చాడు. ఇంకెంత, రెండు చిటికెల్లో చెన్నకేశవుల గుడికి చేరుకుంటాడు. గుట్టలకి అడ్డబడి ఎక్కుతున్నాడు. చిన్న చిన్న బండలు అతని దూకుడుకి ఆగలేక కిందికి దొర్లిపోతున్నాయి.

ఇంతలో పెద్ద అరుపు వినిపించింది. ఆ అరుపు ఎలుగ్గొడ్డుది. కురవ మీద నుంచి వినిపించింది.

కిష్టయ్య భయపడ్డాడు. ఒక్కక్షణం ఆగాడు.

మళ్లీ వినిపించింది. దానితో రామన్న అరుపు కూడా వినిపించింది.

రామన్న కేకతో కిష్టయ్య చలించిపోయాడు. అతని కాళ్లు ఆగలేదు.

కురవ మీదకి చేరుకున్నాడు.

పల్చగా వెన్నెల పడుతోంది. ఈదురుగాలి రయ్యిన కొడుతోంది.

కిష్టయ్య గుడిదగ్గరికి పరుగెత్తాడు.

అక్కడే స్థంభించి పోయాడు.

రామన్న కిందపడి ఉన్నాడు. పొట్టలోంచి పేగులు వెళ్లుకొచ్చాయి. గిలగిలా తన్నుకుంటున్నాడు.

ఎలుగ్గొడ్డు రక్తం తాగుతూంది.

కిష్టయ్య అడుగు ముందుకు పడలేదు. రెండు చేతులతోనూ కళ్లు మూసుకున్నాడు.

ఎలుగ్గొడ్డు మళ్లీ అరిచింది.

కిష్టయ్య వెనక్కు తగ్గాడు.

ఎలుగ్గొడ్డు కురవదిగి వెళ్లిపోయింది.

కిష్టయ్య ఒక్క దూకులో రామన్న దగ్గరకి వెళ్లాడు. అప్పటికే అతను కన్నుమూశాడు.


కిష్టయ్యకి దుఃఖం ఆగింది కాదు. రామన్న తాత మీద పడి బిగ్గరగా ఏడ్చాడు.

రామన్న చిత్రమైన వ్యక్తి. అతని కళ్లల్లో ఉత్సాహమూ, నరాల్లో దుడుకూ చూస్తే అరవై



## కొత్త ప్రేమకథ

'మస్త్' చిత్రంతో బాలీవుడ్‌లోకి ప్రవేశించిన అఫ్తాబ్ శివ్‌దసానీ తరువాత పెద్దగా హిట్ కాకపోయినా, 'కసూర్, ఆవారా పాగల్ దీవానా, లవ్ కే లియె కుఛ్ భీ కరేగా' వంటి చిత్రాల్లో చేసి నటుడనిపించుకున్నాడు. అతని గర్ల్ ఫ్రెండ్ జమున విదేశాల్లో చదువుకుంటూందన్నాడు. కానీ ఈశాదేవల్‌తో కొంత కాలం ప్రేమాయణం నడిపాడు. ఇప్పుడు శిల్పాశెట్టి చెల్లెలు శమితతో తాజాగా ప్రేమలో పడ్డాడు. ఇద్దరికీ అమెరికాలో జరిగిన స్టేజీ షోలో పరిచయం జరిగింది. "నేనేమీ శమితతో తిరగటం లేదు. నిజంగా ఆమెతో ప్రేమలో పడుంటే లేదని చెప్పను" అంటున్నాడు అఫ్తాబ్. కానీ ఇద్దరి కార్లూ ఒకేలా వుండటంతో తరచూ ఒకరి కారు తలుపు ఇంకొకరు తీయబోయి ఇబ్బందిలో పడుతున్నారట. ఇదేంటి మరి?



ఏళ్ల వాడని ఎవ్వరూ అనుకోరు. ఇరవై ఏళ్లపాటు, మిలటరీలో పనిచేసిన అతని చేతులు రాటుదేరాయే కాని ఒడుపు తగ్గలేదు. ఇంత విస్తృతమయిన జీవితంలో తాను చూసినవీ, చేసినవీ అన్నీ కథలుగా చెప్పేవాడు. ఆ కథలతో కిష్టయ్యని ఎంతో సన్నిహితుణ్ణి చేసుకున్నాడు.

అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది కిష్టయ్యకి, రామన్నకి ఆ కాలే పోకపోతే యింకా ఎలా ఉండేవాడో, అని. మిలటరీలో ఉండగా రామన్నకి ఒకసారి చావు తప్పింది కాని, అతను తిన్న దెబ్బకి కాలు తీసెయ్యక తప్పలేదు. ఆసుపత్రిలో కొంతకాలం ఉన్నాడు. గాయాలు మానిన తర్వాత అక్కడినించి విడుదలయి దేశంలో పడ్డాడు. అతని దగ్గర బంధువులంటూ ప్రత్యేకంగా ఎవరూ లేరు. అందరూ దగ్గిర వాళ్లే. అందరూ బంధువులే. కొండ ప్రాంతంలో అతనికి కనిపించిన అందం. విశ్రాంతి వేరే ఎక్కడా దొరకలేదు. తిరిగి తిరిగి వచ్చి యిక్కడ కురవమీద పాడుపడిన గుడిలో మకాం పెట్టుకున్నాడు. అక్కడే, కాయ కసర్లు తెచ్చుకుని వండుకు తింటాడు.

తెల్లవారింది.

కిష్టయ్య చెన్నకేశవులు గుళ్లో అడుగు పెట్టాడు. అతను రాగానే గబ్బిలాలు రెక్కలల్లార్చాయి. గుడి అంతా బావురు మంటున్నట్టుంది.

కిష్టయ్య కళ్లు తుడుచుకున్నాడు. గుళ్లో ఒకమూల చిన్న అర ఉంది. అందులో ఒక కాన్వాస్ సంచీ, బట్టలూ ఉన్నాయి. కిష్టయ్య సంచీ తెరిచాడు. అందులో ఒక పుస్తకం ఉంది. మిలటరీ దుస్తుల్లో రామన్న ఫొటో దానికి అంటించి ఉంది. అందులో ఏదో రాసి ఉంది. అదంతా చదవలేని వాడయినందుకు కిష్టయ్య బాధపడ్డాడు. అవును, నెల నెలా పేటకు వెళ్లేటప్పుడు రామన్న యీ పుస్తకమే తీసుకువెళ్తూ ఉండేవాడు. కిష్టయ్య, ఆ పుస్తకం మడిచి బొడ్డులో దోపుకున్నాడు.

పక్కనే తుపాకీ ఉంది. కిష్టయ్య దాన్ని అందుకున్నాడు. రెండు చేతులతోనూ తడుముతూ అలానే కూర్చుండిపోయాడు.

రామన్న బతికినంతకాలం ఎన్నడూ యీ తుపాకీ విడిచిపెట్టి ఉండలేదు. దానితోనే ఎన్నో పిట్టలనూ, ఎలుగ్గొడ్లనూ కొట్టాడు. కాని, కానికాలంవచ్చి యీ రోజున ఆ ఎలుగ్గొడ్డు పంజాల్లోనే చిక్కుకున్నాడు. ఎప్పుడూ అతని భుజాన్నే వేలాడే తుపాకీ యీనాడు అతన్నే

వొంటరిని చేసేసింది.

కీడు మూడినప్పుడు ఎప్పుడు, ఎలా జరుగుతుందో ఎవరికి తెలుస్తుంది? ఎప్పుడూ జాగ్రత్తగా ఉండే రామన్న తాత యీవేళ ఎలుగ్గొడ్డుకు ఎలా చిక్కాడు?

కిష్టయ్య ఏమీ ఆలోచించలేక పోతున్నాడు.

కురవ దిగువన మనుష్యుల అలికిడి వినిపించింది. కిష్టయ్య లేచి బయటకి వచ్చాడు. కురవ దిగి, వాళ్లని చేరుకున్నాడు. రామన్న వింత చావు సంగతి వాళ్లకు చెప్పాడు. చెంచులు పదిమందీ పోగయి కురవ మీదకు వచ్చారు.

అంబటి వేళకు రామన్న తాత దహనం పూర్తి అయింది. కిష్టయ్య మళ్లీ గుళ్లో అడుగు పెట్టాడు. రామన్న తాత సంచీ బుజానికి తగిలించుకున్నాడు. రెండవ బుజం మీద తుపాకి పెట్టుకున్నాడు. కురవదిగి బయటకి నడిచాడు.

చెంచుల గూడెం గుడిసెల్లో నుంచి పొగలు లేస్తున్నాయి. కిష్టయ్యను చూసి చెంచులు విస్తుపోయారు. రామన్న చావు సంగతి విని జాలిపడ్డారు. రామన్న తాతకీ, కిష్టయ్యకీ ఉన్న చుట్టరికం వాళ్లకి తెలుసు.

కిష్టయ్య రెండు రోజులు కురవ దిక్కుకు రాలేదు. తాత చావు అతన్ని ఎంత కుదిపేసిందో చెంచులు అర్థం చేసుకోగలరు. ఉంటున్నది అడవిలో. ఎలుగ్గొడ్లూ మెకాలూ బతికేది కూడా అదే అడవిలో ఎవరి జాగ్రత్తలో వాళ్లు ఉన్నప్పటికీ ప్రమాదాలు రాక తప్పవు. కాని ఏం చేస్తారు? ఉన్నచోటు వదిలి ఎలా పోగలరు? ఆ కొండ దేవుడే వాళ్లని కాపాడాలి!

మూడో రోజుకు కిష్టయ్య కొంత తేరుకున్నాడు. జొన్న చేను గుర్తుకు వచ్చింది. అవును. మూడురోజులనుంచి తను ఆ దిక్కుకే పోలేదు. మూరెడేసి కండెలు వేసి వున్న చేను ఏమయిందో ఏమో? తను కాపలాకి వెళ్లలేదని తెలిస్తే దొర ఎంత మండిపడతాడో!

కిష్టయ్య ఒక్క క్షణం ఆగాడు. ఆ బిడ్డనూ, తల్లినీ ఒక్కసారి చూసి రావాలనిపించింది.

పొద్దు వాటారుతున్నది. వెలుగుండగా కురవకి చేరుకోవాలనుకున్నాడు. అసలే చీకటి రాత్రులు. మళ్లీ వెనక్కు పోవడం ఎందుకని, ముందుకే అడుగేశాడు.

చుట్టూ చెట్లూ, పొదలూ, పొదల్లోంచి కమ్మటి వాసన వస్తోంది. కిష్టయ్య నడుస్తున్నాడు. నడుస్తున్నంతసేపూ రామన్న తాతే గుర్తుకు వస్తున్నాడతనికి.

అవును, కురవ మీదకు చేరుకోగానే తనని ఎవరు పలకరిస్తారు? తనని దగ్గరికి తీసుకుని ఆప్యాయంగా ఎవరు మాట్లాడుతారు? యుద్ధాల గురించి కథలు ఎవరు చెబుతారు? తాత చనిపోవడం తన దురదృష్టమే అనిపించింది కిష్టయ్యకి. చీకట్లో ఇల్లుదాటి బయటకు రావడమంటే భయపడే తనకి, గుండెలో యింత ధైర్యం పోసినవాడు తాత. అటువంటి రామన్నతాత యీవేళ కురవ మీద కనిపించడు...

కిష్టయ్య నడుస్తున్నాడు. ఇంతట్లో,



హఠాత్తుగా ఒక కేక వినిపించింది. వీపు చరిచినట్లయిందతనికి- చుట్టూ చూశాడు. దూరంగా ఒక చెట్టుకింద, చెంచు బాలెంత కనిపిస్తోంది. ఆమె కాళ్ల దగ్గర కట్టెలమోపు పడి ఉంది.

కిష్టయ్య అక్కడికి రయ్యిన పరుగెత్తాడు.

ఆమెను ఒక కొండ చిలువ చుట్టేసుకుంది. ఆమె దాని పట్టు విడిపించుకునేందుకు పెనుగులాడుతోంది.

కిష్టయ్యని చూసింది. మళ్లీ అరిచింది. కిష్టయ్య ఆగాడు. తుపాకీ భుజం మీదకి ఎత్తాడు గుర్రం తడివాడు. ఆమె విలవిల్లాడిపోతూంది. కిష్టయ్య వొణికి పోతున్నాడు. రెండు చేతులతోనూ తుపాకి గట్టిగా పట్టుకున్నాడు.

తుపాకి గుర్రం దూకింది. గుండు వెళ్లి పాము మెడలో దూసుకుపోయింది. ఆమె మళ్లీ అరిచింది.

కిష్టయ్య దగ్గరికి పరుగెత్తాడు. ఆమె తల వాలిపోయింది. పాము చచ్చిపోయింది. తొందర తొందరగా పామును బయటకు లాగేశాడు. ఆమె కళ్లు తెరవలేదు.

కిష్టయ్య వాగు దగ్గరకు పరుగెత్తాడు. మోదుగ దొన్నెలో నీళ్లు పట్టి తెచ్చాడు. ఆమె ముఖం మీద చల్లాడు.

ఆమె కళ్లు తెరిచింది. చచ్చిపడి ఉన్న పామును చూసింది. లేచి కూర్చుని, కిష్టయ్య చేతులు అందుకుని కళ్లకద్దుకుంది. అతని చేతుల్లో వెచ్చటి కన్నీరు నిండింది.

"నీ మేలు ఎప్పటికీ మరవను అన్నా. నాకు కాదు, నా బిడ్డకు ఊపిరి పోశావు!" అన్నదామె.

కిష్టయ్యకు కూడా కళ్లంట నీళ్లు తిరిగాయి. ఆ నీటి పొరలలో రామన్న తాత మొహం కనిపించింది.

తాతా! యీ తెగింపంతా నీది! నన్ను ఇన్నాళ్లకి మనిషిని చేశావు. మొగవాణ్ణి చేశావు! అని తన చేతులెత్తి దండం పెట్టాడు.

పచ్చి బాలెంత, పైగా, యిప్పటివరకూ ప్రాణంకోసం పెనుగులాడిన మనిషి....

కిష్టయ్య మోపందుకుని, ఆమె చెయ్యిపట్టుకుని గూడెం వైపుకు నడిపిస్తున్నాడు.

నా బిడ్డ! గుడిసెలో ఒక్కడూ ఉన్నాడు. ఏమయాడో, ఎలా ఉన్నాడో? అంటూ ఆమె, ఆరాట పడుతున్నది. ఎంత ఓపిక లేకపోయినా తొందర తొందరగా అడుగు వేస్తున్నది.

తోటి మనిషికి ప్రాణం పోసినప్పుడు కలిగే ఆనందం జీవితంలో మొట్ట మొదటిసారిగా కిష్టయ్యకి అనుభవమయింది.

తాతా! మాకందరికీ ప్రాణం పోసిన వాడవు నువ్వు. నువ్వే! అన్నాడు కిష్టయ్య. గూడెం వైపు కొండమీద, చుక్క మిలమిలా మెరిసింది.

**(ఈ కథ మొదటిసారి 'జ్యోత్స్న' (1965)లో ప్రచురితమైంది)**

■

### ప్రియంకకూ తప్పలేదు!

*ఏమిటి? వదంతుల బారిన పడటం! 'ద హీరో' చిత్రంలో ప్రియంక, సన్నీదేవల్‌తో నటించింది. అంతే, ఇహ సన్నీకీ, ప్రియంకకూ ఏదో వుందనే వార్త గుప్పుమంది పరిశ్రమంతటా. దానికి ప్రియంక, "తొలి షెడ్యూల్లో సన్నీ కనీసం 'హలో' కూడా చెప్పలేదు నాకు. అపరిచితుల్లా గడిపాము. రెండో షెడ్యూల్లో మాత్రం అతికష్టం మీద పలకరించుకున్నాం. అయినా సరే, ఇదంతా ఏమిటో చదివేందుకు అస్సలు బాలేదు!" అంటూంది ఎంతో బాధ పడుతూ. బాలీవుడ్డా మజాకా?*